తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
28 సెప్టెంబర్ 2026
పేజీలు - 12



# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు

వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్‌లోని గోపాలస్వామి గుడి సమీపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కూడా చైర్మన్ గుండు సుధారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, లు పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాపూజీ తెలంగాణ ఉద్యమం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, వరంగల్ ఆర్డీవో సుమ, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఊర చెరువులో మట్టి తవ్వకాలను ఆపేదెవరు?



- ఎల్లాయగూడెంలో యదేచ్ఛగా చెరువు మట్టి తరలింపు
- పగలు, రాత్రి కొనసాగుతున్న మట్టి దందా
- గుంతల మయమై ప్రమాద భరితంగా మారిన ఊరచెరువు
- ఊర చెరువును కాపాడాలని కోరుతున్న గ్రామస్తులు, రైతులు, మత్స్యకారులు, ఉపాధి హామీ కూలీలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) : ఊర చెరువులో కొనసాగుతున్న అక్రమ మట్టి దందాను ఆపేదెవరని ఎల్లాయగూడెం గ్రామస్తులు, రైతులు, మత్స్యకారులు, ఉపాధి హామీ కూలీలు ప్రశ్నిస్తున్నారు. పట్టపగలు, రాత్రి వేళల్లో జెసిబిల సహాయంతో ఎల్లాయగూడెం గ్రామంలోని ఊర చెరువులో చెరువుకొమ్ము తండా, 16 చింతల తండా, బోడ మాణిక్యం తండా గ్రామాలకు చెందిన జెసిబి యజమానులు అక్రమ తవ్వకాలను చేపడుతూ పై గ్రామాల ట్రాక్టర్లతో పాటు ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్లలో అక్రమంగా మట్టిని బయటికి తరలించుకుపోతున్నారు.

వార్త మెయిన్ 7లో

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



- డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్

నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 27,(జనంసాక్షి ): జిల్లాలోని ఆసుపత్రులు, క్లినిక్‌లు, లేబరేటరీలు, డయాగ్నస్టిక్ కేంద్రాలు సంబంధిత చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ సూచించారు. జిల్లాలోని పలు వైద్య సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కనకాపూర్‌లోని శ్రీ సాయి క్లినిక్, ఖానాపూర్‌లోని విజయలక్ష్మి క్లినిక్‌లను చట్టపరమైన నిబంధనల ప్రకారం సీజ్ చేసినట్లు తెలిపారు.

ఆయుర్వేద, హోమియోపతి, యునాని, ఇతర ఆయుష్ వైద్య సంస్థలు, దంత ఆసుపత్రులు, క్లినిక్‌లు, లేబరేటరీలు సంబంధిత నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ పొందిన తర్వాతే వైద్య సేవలు అందించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘిస్తూ సేవలు అందించే సంస్థలకు నోటీసులు జారీ చేయడంతోపాటు సీజ్, ఇతర కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఆసుపత్రిలో సర్వీస్ చార్జీల వివరాలను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందేలా జిల్లాలో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఎన్ కార్యక్రమ నిర్వహణాధికారి డాక్టర్ సౌమ్య, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు అన్యాయం

- స్థానికత, పేదరికంపై అవగాహన లేని అధికారులు
- డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై వెల్లువెత్తుతున్న విమర్శలు
- ప్రత్యేక నిఘా విభాగంతో రీ-సర్వే చేయించాలని డిమాండ్

ఖానాపూర్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి) : సొంతిల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం పక్కదారి పడుతోంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అర్హులకు దక్కాల్సిన ఇళ్లను ఏసీలు బిగించుకునే స్థాయి ఉన్న శ్రీమంతులకు కట్టబెట్టారని స్థానిక నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వార్త మెయిన్ 3లో

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 27 (జనం సాక్షి)** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వరంగల్ గోపాలస్వామి గుడి జంక్షన్‌లోని ఆయన విగ్రహానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ గారు జీవితాంతం కృషి చేశారని, సమాజంలో సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు బలపడాలని ఆయన ఆకాంక్షించారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మహమ్మద్ అయూబ్ గారు అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్ కాంగ్రెస్ నాయకులు గోరంట్ల రవి, మహమ్మద్ కమాలుద్దీన్, మహమ్మద్ పాష, శ్రీపాద సతీష్, నాంపల్లి యాదగిరి, కుద్దుష్, బండ్ల సురేందర్ తో పాటు పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**నల్లబెల్లి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతో పాటు సామాజిక సేవా రంగాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



**దేవరుప్పుల, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా దేవరుప్పుల మండల తహశీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు , సిబ్బంది పాల్గొన్నారు.



**ఖానాపూర్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి)** పట్టణంలోని మార్కండేయ ఆలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి సదరు సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సదరు సంఘం అధ్యక్షుడు బిల్ల శంకర్ మాట్లాడారు. సమాజం కోసం బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, నేటి యువత ఆయన ఆదర్శాలు, అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదరు సంఘం ప్రధాన కార్యదర్శి భీమనాతి నరేష్, కోశాధికారి కస్తూరి రాజేందర్, ప్రచార కార్యదర్శి రవి చరణ్, యువజన సంఘం అధ్యక్షుడు కస్తూరి మహేందర్, నాయకులు భీమనాతి గంగారాజం, భీమేశ్వర్, ఆడెపు రాజేశ్వర్, జంగాల భీమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 27,(జనంసాక్షి )** తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్మల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బాపూజీ విగ్రహానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ.. గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న బాపూజీ, అనంతరం తెలంగాణ సాధన కోసం చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, బిజెపి నాయకులు అయ్యన్నగారి భూమయ్య, ఆడెపు సుధాకర్, కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, నాయకులు చిలుక రమణ, రామలింగం, గుమ్మిడియాల రాములు పాల్గొని బాపూజీకి ఘన నివాళులర్పించారు.



**పరకాల, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** మూడు తరాల తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో ముందు వరుసలో నిలిచిన స్వాతంత్ర్య సమరయోధులు, మాజీమంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని పరకాల పోపా అధ్యక్షుడు డాక్టర్ పి. రాజేశ్వరప్రసాద్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీకి సముచిత గౌరవం కల్పించడంలో భాగంగా మామునూరు విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టాలని కోరారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు దయాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ట్రస్టు బోర్డు అధ్యక్షుడు డాక్టర్ మంత్రి కాశయ్య మార్కండేయ ఆర్థిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల అశోక్ , తవుటం మధుసూదన్ మాజీ కౌన్సిలర్లు పొరండ్ల సంతోష్, చిదురాల దేవేందర్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు చేనేత సంఘం ఉపాధ్యక్షుడు దార్న వేణుగోపాల్, ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు దార్న కుమారస్వామి, నడికుడ మండల అధ్యక్షుడు గాదె శంకరయ్య పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు స్ఫూర్తిదాయకం

- 111వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ విగ్రహానికి నివాళులు
- ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు



**పరకాల, సెప్టెంబర్ 27 (జనం సాక్షి) :-** పరకాల పట్టణంలో తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చేనేత సహకార సంఘం పరకాల ఉపాధ్యక్షులు దార్న వేణుగోపాల్, 21వ వార్డు కౌన్సిలర్ సుధమల్ల రమేష్, ఈగ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.


## లారీ యజమాని కుటుంబానికి సంఘం భారీ సాయం

### లక్షా 44 వేల నగదు అందజేత



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** లారీ యజమాని కుటుంబానికి సంఘం లక్షా 44 వేల రూపాయల సాయం అందజేసి, అండగా నిలిచింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లారీ యజమాని నల్ల రాజిరెడ్డి ఈ నెల 17న మరణించారు. ఆదివారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో గణపురం మండల లారీ యజమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మానవతా దృక్పథంతో గణపురం మండల లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు గండ్రత్ సురేందర్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి లక్షా 44 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని లారీ యజమానులందరూ పాల్గొన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా మాదాసు మొగిలి నియామకం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా గణపురం మండల కేంద్రానికి చెందిన మాదాసు మొగిలి నియమితులయ్యారని ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాదాసు మొగిలి మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి ఓబిసి మోర్చా బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల కీర్తిరెడ్డి, జన్నె మొగిలి, వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగేందర్, నాగపూరి రాజమౌళి గౌడ్, ఎరుకల గణపతి, దుప్పటి భద్రయ్య, దొంగల రాజేందర్, శివనాత్రి వేణు, మంద మహేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బల్దియాలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జయంతి వేడుకలు నిర్వహించారు. అదనపు కమిషనర్ జోనా, అధికారులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ జోనా మాట్లాడుతూ, స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని సైతం త్యజించిన నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఎస్ఈ రాజ్‌కుమార్, సీఎంహెచ్ఓ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, ఆరోగ్యాధికారి డా. రాజేష్, హార్టికల్చర్ అధికారి ప్రశాంత్, సూపరింటెండెంట్లు బాకం సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



**నిర్మల్ బ్యూరో,, సెప్టెంబరు 27: (జనంసాక్షి )** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం నిర్మల్ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కుల సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడిగా, నిజాం వ్యతిరేక పోరాట యోధుడిగా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడిగా కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆయన వృద్ధాప్యంలోనూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమించడం గొప్ప విషయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంఘాల నాయకులు అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి సేవలను ప్రజలకు తెలియజేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు దావెర అనిల్‌కుమార్ పరామర్శ



**దేవరుప్పుల, సెప్టెంబర్ 27 (జనం సాక్షి)** మండలంలో అప్పిరెడ్డిపల్లి 8వ వార్డు సభ్యులు బాషిపెల్లి మల్లయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి రాజుల రమేష్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు దావెర అనిల్‌కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కౌడగాని అనూష నర్సింగరావు, కూకట్ల కొమురయ్య, పులిగిల్ల మల్లయ్య, మాసంపెల్లి నర్సయ్య, కాజం యాదయ్య, దూకుడే కొండయ్య, దండు వెంకన్న, కూకట్ల రమేష్, కోటయ్య, కాంటూరి శ్రీనివాస్, కౌడగాని శ్రీధర్, భూక్య సజ్జన్, మాసంపల్లి మహేందర్, పులిగిల్ల వెంకన్న, ఉప్పుల ప్రకాష్, గనుపాక ప్రదీప్, పులిగిల్ల అఖిల్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 27 (జనం సాక్షి) :**కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు కూరపాటి వెంకట నారాయణ, సంగం వెంకట్రాజం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేషన్ చైర్మన్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో వరంగల్ పచ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్ని ప్రజల కోసం, ముఖ్యంగా వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితం చేసిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారుకొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన మార్గంలో నడుస్తూ వెనకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం.ఎల్.ఏ. వద్దాల శ్రీరాములు , జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం , రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి శ్రీ తౌటం రవీందర్ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ గుర్రం కోటేశ్ , బిసి నాయకులు శ్రీ డా, చంద మల్లయ్య, పద్మశాలి సంఘ నాయకులు, శ్రీ ఎస్. లక్ష్మణ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి , ఆర్. సంపూర్ణ , సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

- చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్
- మీడియా సమావేశంలో వెల్లడించిన కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు




**నడి కూడ సెప్టెంబర్ 27 ( జనం సాక్షి) :** నడికుడ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నడికుడ మండల సమన్వయ కమిటీ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధిష్టానం మరియు శాసనసభ్యుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని తెలియజేశారు. మండలంలోని మూడు గ్రామాల ముగ్గురు ముఖ్య నాయకులు పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై పూర్తి నివేదికతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా చర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి కారణమైన చర్లపల్లి గ్రామ మాజీ చాడ తిరుపతిరెడ్డిని జిల్లా నాయకత్వ ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు అదే కాకుండా గౌరవప్రదమైన హోదాలో ఉన్న వారిని ఇష్ట రీతిలో దుర్భాషలాడుతున్నట్లు రుజువైనందున పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు మండలంలోని మిగతా రెండు గ్రామాల ఇద్దరు నాయకులకు వారి నివేదికలు అధిష్టానానికి వచ్చిన అనంతరం అతి త్వరలో వారిద్దరి పైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ మీడియా సమావేశంలో నడి కూడ కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి కల్పన రవీందర్ యాదవ్ సదానందం మలహలరావు నారాయణ సమ్మయ్య సురేష్ పలు గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథపురంలో ఫుడ్ మార్కెట్‌కు స్థల పరిశీలన





**గీసుకొండ మండలం, సెప్టెంబర్ 27, (జనం సాక్షి)** గీసుకొండ: మండలంలోని విశ్వనాథపురం, గ్రామంలో ఫుడ్ మార్కెట్, ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, పరిశీలించారు. జిల్లా కలెక్టర్, డాక్టర్ సత్యశారద, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, ఏ.ప్రియాంక అనిల్, తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ఫుడ్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. మార్కెట్‌కు అవసరమైన మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలు, మార్కెటింగ్ వసతులపై పరిశీలన చేశారు. ఫుడ్ మార్కెట్ అందుబాటులోకి వస్తే రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో గీసుకొండ మండల, పార్టీ అధ్యక్షుడు దాడి శివ, పీసీసీ మహిళా విభాగం నాయకురాలు భీమగాని సౌజన్య, వరంగల్ జనరల్ సెక్రటరీ తుమ్మనపల్లి శ్రీనివాస్, ఆకుల రుద్రప్రసాద్, కుసం రమేష్, దూల వెంకటేశ్వర్లు, హలావత్ వీరన్న, కొమ్మాల సర్పంచ్ యమున ప్రవీణ్, నందనాయక్ తండా సర్పంచ్ భూక్య అఖిల్, విశ్వనాథపురం సర్పంచ్, జ్యోతి తిరుపతి, సర్పంచ్ సతీష్త, దితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ:పద్మశాలి సంఘం

### మండల అధ్యక్షులు దోమల సమ్మయ్య



**కాటారం సెప్టెంబర్ 27( జనం సాక్షి):** తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు, స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, తెలంగాణ హక్కుల కోసం బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్న బాపూజీ అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయ, సామాజిక రంగాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వివిధ దశల్లో ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు పులి అశోక్, జిల్లా నాయకులు మాచర్ల రాజేందర్, జయశంకర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అలుబాక సుజాత, సంఘం సభ్యులు కొండ వెంకటేశ్వర్లు,వలస వెంకటేశ్వర్లు, పల్నాటి బలరాం,దోమల రాజశేఖర్, ఎలుగం సత్యనారాయణ, ఎలగం రవీందర్, సంగం శ్రీనివాస్, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ కర్ణాకర్ రావు,కమిటీ సభ్యులు చల్ల నారాయణ రెడ్డి,పంతకాని సమ్మయ్య,చీమల సందీప్, పసుల మొగిలి,కొట్టే ప్రభాకర్,దుర్గం తిరుపతి,ఆత్మకూరి స్వామి యాదవ్,కామిడి వెంకట్ రెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి,గడవేణి దేవేందర్ యాదవ్,ఆత్మకూరి కుమార్ యాదవ్, ఐలయ్య యాదవ్,బిరెల్లి కరుణాకర్, మారపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను తక్షణమే అమలు చేయాలి

- ఇళ్ళులేని నిరుపేదలను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- రాజకీయాలకు అతీతంగా ఇళ్ళు ఇచ్చి ,ఇళ్ల వ్యయం 10 లక్షలకు పెంచి, మెటీరియల్స్‌ను సబ్సిడీ ధరలకు అందించాలి.
- సీపీఎం గూడూరు ఏరియా కమిటీ కార్యదర్శి నక్క సైదులు.



**గూడూరు, సెప్టెంబర్27(జనంసాక్షి):** రాజకీయాలకు అతీతంగా ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ సిపిఎం గూడూరు, కొత్తగూడ, గంగారం ఏరియా కమిటీ కార్యదర్శి నక్క సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామంలో సిపిఎం విస్తృత స్థాయి సమావేశం మన్న మల్లేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సైదులు హాజరై మాట్లాడుతూ గిరిజన పేదలు అత్యధికంగా గూడూరు, కొత్తగూడ గంగారం,ఏజెన్సీ ఏరియాలలో జీవిస్తున్నారని, వారికీ సరైన ఇండ్లు లేక తడకలు పెంకుటిల్లు రేకులు వేసుకొని దుర్భరమైన జీవితాలను గడుపుతు, ఎండనక వాననక, తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి గ్రామానికి మూడు లేక నాలుగు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి చేతులు దులుపుకుందని, అధికారులు గ్రామాల్లో సర్వే చేసి, రాజకీయాలకు అతీతంగా, గ్రామసభల ద్వారా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి, ఇండ్లు మంజూరు చేయాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు సరిపోవటం లేదని, మధ్యలోనే ఇండ్లు ఆగిపోతున్నాయని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల వ్యాయాన్ని 10 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పేదలందరికి అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ప్రభుత్వ హామీలు నీటి మీద రాతలుగా మారాయని వారి విమర్శించారు. పేదలను ఓటు బ్యాంకుగానే కాకుండా ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మల్లేష్ వీరన్న, సురాంబా, వెంకన్న, లక్ష్మణ్, సరోజా, భాగ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

- 5 రోజుల పని విధానం అమలు చేయాలి : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్
- సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు 3 రోజుల సమ్మె - కార్మికవర్గం తోడుగా నిలవాలి




**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27 (జనం సాక్షి) :-** బ్యాంకు ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో చేపట్టనున్న 3 రోజుల దేశవ్యాప్త సమ్మెకు ఏఐటీయూసీ కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ తెలిపారు. ఆదివారం ఆసిఫాబాద్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు చాలా కాలంగా వారానికి 5 రోజుల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో పని గంటలు విపరీతంగా పెరగడం, మితిమీరిన పనిభారం, నిరంతర టార్గెట్ల ఒత్తిడి కారణంగా ఉద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికిని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి సిబ్బంది కొరతను నివారించాలని, అధిక లక్ష్యాల పేరుతో ఉద్యోగులపై వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ 72 గంటల సమ్మె జయప్రదానికి జిల్లాలోని కార్మికవర్గమంతా బ్యాంకు ఉద్యోగులకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్, ఉపాధ్యక్షుడు సుధాకర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపి నుండి కాంగ్రెస్‌లో ఎవరు చేరలేదు

### బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 27 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలం రాజవరం గ్రామం నుండి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్‌లో ఎవరు చేరలేదని బిజెపి పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ బిఆర్ఎస్ పార్టా,కాంగ్రెస్ పార్టా ఎటు తెలియని ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం వారి నివాసంలో కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు అని తప్పుడు స్టేట్ మెంట్ ఇవ్వడం సరైయింది కాదన్నారు. దీనిపై స్పందించిన బిజెపి చిల్పూర్ మండల కమిటీ, బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఖండిచడం జరిగింది. బిజెపి కార్యకర్తలు పార్టీలో చేరకున్న కాంగ్రెస్‌లో చేరారని అనడం సిగ్గు చేటు అని అన్నారు. చేరిన వారిలో బిజెపి నాయకులు ఉన్నారని ఆ ఫొటోలో దమ్ముంటే చూపించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇలాంటి తప్పుడు ప్రచారాలను సాహించేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజవరం శక్తి కేంద్రఇంచార్జి కన్నెబో యిన అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ముక్కెర శ్రవణ్ యాదవ్,వెలిశాల శ్రీనివాస్,మండ ల నాయకులు కట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్,భైరగోని పృథ్విగౌడ్, కరుణాకర్ ముదిరాజ్, గొల్లపెల్లి శైలేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ రాజ్యం నర్సయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**గంగారం, సెప్టెంబర్ 27: (జనం సాక్షి)** గంగారం మండలం మడగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాజ్యం నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముడిగా వీరభద్ర పోతయ్య నేడు వారి నివాసానికి వెల్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వారితో పాటు మడగూడెం సర్పంచ్ ఈసం సురేష్, గంగారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అక్కపెల్లి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు లవయ్య, బద్రయ్య, రవీందర్, సురేష్, మహేందర్, కృష్ణ ప్రసాద్ తదితర అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలేగాం గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి



**కుబీర్, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె జీవిత విశేషాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలను వక్తలు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళలు సైతం ధైర్యంగా ముందుకు వచ్చి హక్కుల కోసం పోరాడేందుకు ఐలమ్మ జీవితం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి ఆనంద్, ఉప సర్పంచ్ అను, శంకర్, ఆనంద్ రెడ్డి, గంగాధర్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా గ్రామంలో ఆమె సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి క్యాతనపల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిజోన్ సెంటర్‌లోని శ్రీలక్ష్మి గణేష్ మండలి వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం యోగా, బ్రూస్లీ రంగాల్లో అవార్డులు, పతకాలు సాధించిన రామకృష్ణాపూర్‌కు చెందిన గోరంట్ల గీతాదేవి--దేవేందర్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు తిరుపతి, వేముల వెంకటేశం, కొండ కుమార్, ఇప్పకాయల లింగయ్య, బూర సారంగపాణి, ఆడెపు లక్ష్మణ్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



**తాండూర్, సెప్టెంబర్ 27(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని రెయిన్బో ఫంక్షన్హాల్లో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి, చేనేత కార్మికుల సంక్షేమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రఘుపతి, లక్ష్మీపతి, సత్యనారాయణ, విక్రమ్, సత్యం, ముత్తయ్య, శివనారాయణ, కాంతారావు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**కడెం: సెప్టెంబర్ 27(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు, కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు కాసవేని లింగన్నయాదవ్,ఉపాధ్యక్షులు కొట్టె రాజన్న, మ్యాకల గంగన్న,ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీధర్,కార్యదర్శులు గర్షకుర్తి శ్రీనివాస్, కంచి వెంకటరమణ,అధికార ప్రతినిధి బొడ్డులింగన్న,కోశాధికారి బుక్కియా కైలాస్, ఏగ్జిక్యూటివ్ సభ్యులు సంకోజి తిరుపతి, అత్రం మణిక్రావు,మహిళా అధ్యక్షురాలు బెడదా విజయ,ఎస్సీ సెల్ అధ్యక్షులు నారపాక భాస్కర్,బీసీ సెల్ అధ్యక్షులు బొరుగు తిరుపతి గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా తారియా నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు బెడదా మల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొడ్డు గంగన్న మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జొన్నాల చంద్రశేఖర్, ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు జాడి రాజేశ్వర్, మైనారిటీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు సలీం, యూత్ మండల అధ్యక్షులు రెంకల శ్రీనివాస్ యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేఖర్, బీఎల్ఏ సభ్యులు అంజి, నాయకులు సత్తన్న కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రీ-సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### రైతులు, భూ యజమానులు తమ భూ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట సెప్టెంబర్ 27 (జనం సాక్షి)** రైతులు, భూ యజమానులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ-సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఖానాపూర్ మండలం రాగం పేట, నర్సంపేట మండలం రామవరం గ్రామాల్లో భూభారతి రీ-సర్వేలో భాగంగా నిర్వహించిన గ్రామ సభల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సుమారు 100 సంవత్సరాల తర్వాత చేపడుతున్న రీ-సర్వేలో భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను పకడ్బందీగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. రీ-సర్వే ప్రక్రియలో భాగంగా భూ యజమానులు, రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. భూ వివరాల్లో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు రీ-సర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూముల హద్దులు, రికార్డులను సక్రమంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్‌లో భూ వివాదాలు, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో గొలుసుల సహాయంతో నిర్వహించే సర్వే ప్రక్రియకు భిన్నంగా ప్రస్తుతం ఆధునిక రోవర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రీ-సర్వేను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీ-సర్వేపై రైతులకు, గ్రామస్థులకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నర్సంపేట మండలం రామవరం, ఖానాపూర్ మండలం రంగంపేట గ్రామాల్లో రీ-సర్వే పనులు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-సర్వే సజావుగా జరిగేలా గ్రామస్థులు, రైతులు అధికారులకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్‌లో తాగునీరు, పశువులకు నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. రైతులు నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నర్సంపేట, ఖానాపూర్ తహసీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రమేష్, రంగంపేట సర్పంచ్ ఏ. రాజు, రామవరం సర్పంచ్ అర్ణం అనితతో పాటు రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదురుకోలేక అసత్య ఆరోపణలు

### మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి)** రాజకీయంగా ఎదురుకోలేక తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ అన్నారు. ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం 6వ వార్డ్ కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి తనపై, తన భర్తపై చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఆమె చేసిన ఆరోపణలకు రుజువులు ఉంటే చూపిస్తుందేమో అని ఒక రోజు సమయం ఇచ్చామని, కాని ఇంతవరకు కౌన్సిలర్ చేసిన ఏ ఒక్క ఆరోపణకు ఆధారాలు చూపలేదన్నారు. 6వ వార్డ్ ఆర్పీకి సంబందించి విషయంలో మాకుఎం సంబంధం లేదని, అది పూర్తిగా మెప్మా విభాగనికి సంబందించిన విషయం అని గుర్తు పెట్టుకోవాలన్నారు. సదరు ఆర్పీ విషయంలో అధికారులు గత కొన్ని నెలలుగా విచారణ జరిపించి, చర్యలు తీసుకున్నారని అన్నారు. ఆర్పీ విషయంలో మా ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఉంటే నిరూపించాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ కృష్ణవేణిని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని నా భర్త ఒత్తిడి చేశాడని, బెదిరించాడని చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యం అన్నారు. వాటికి సంబందించి ఏ ఒక్క ఆధారం చూపెట్టిన మేము ఎలాంటి చర్యలకైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. మమ్మల్ని రాజకీయంగా ఎదురుకోలేక ఇలాంటి పిచ్చి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కౌన్సిలర్ కృష్ణవేణికి మరొక రోజు సమయం ఇస్తున్నామని ఆమె చేసిన ఆరోపణలు నిరూపించాలన్నారు. లేని పక్షంలో ఆమెపై తీసుకునే న్యాయ పరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడానికి కేటాయించే సమయాన్ని ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించిన వార్డ్ ప్రజల అభివృద్ధికి కేటాయించాలని చురకలు అంటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మడగూడెం గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాజం లక్ష్మీనారాయణ



**గంగారం, సెప్టెంబర్ 27: (జనం సాక్షి)** గంగారం మండలం మడగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం గ్రామ కమిటీ నూతనంగా నియమించారు. కమిటీ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా వచ్చిన చెన్నూరి మహేందర్ ఆధ్వర్యంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముడిగా వీరభద్ర పోతయ్య, మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అక్కపెల్లి సాంబయ్య ఆదేశాల మేరకు, స్థానిక సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. ఈ మేరకు మడగూడెం గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రాజం లక్ష్మీనారాయణ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మండల పార్టీ అధ్యక్షురాలికి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులకు, సర్పంచ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు, గోగు సునీల్ ప్రధాన కార్యదర్శులు గాంధార్ల కృష్ణ, గోగు సురేష్, జనగం సమ్మయ్య, కార్యదర్శులు జనగం కోటేష్, గోగు రాజు, నరేష్, దుర్గం రవితేజ తదితరులు నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి

## అంబటి శ్రీనివాస్ టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**నర్సంపేట సెప్టెంబర్ 27 (జనం సాక్షి)** భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన ఓటు హక్కును ధ్వంసం చేస్తున్న ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి అని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అమిత్ షాల జోడి కేంద్రంలో తమ అధికారాన్ని పదిల పరుచుకోవడానికి చేస్తున్న కుట్రలో భాగమే ఎస్ఐఆర్ ప్రక్రియ అని, ఈసీనీ ఉపయోగించుకుని సర్ ప్రక్రియ ద్వారా రాష్ట్రాల్లోని ఓట్లన్నీ కొల్లగొట్టి ఆ రాష్ట్రాల్లో అధికారంలోకి రావడమే కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక అని ,దానికి కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌ను పావుగా వాడుకున్నారు అని అంబటి అన్నారు. స్వతంత్రమైన ఎన్నికల సంఘాన్ని నీరుగార్చి మిగతా ఎన్నికల అధికారుల ప్రమేయం లేకుండానే జ్ఞానేష్ కుమార్ ఫామ్ సిక్స్ ద్వారా అమ్మ నాన్నల ఓట్ల ప్రస్తావన చేస్తూ, యువత ఓట్లు నమోదు కాకుండా అడ్డుపడుతూ, ఉన్న ఓట్లను తొలగిస్తూ జ్ఞానేష్ కుమార్ ఓట్ల విధ్వంసానికి తెర లేపి రాక్షస ఆనందం పొందుతున్నారని శ్రీనివాస్ అన్నారు . బిఎల్‌వోలు కేవలం అప్లికేషన్లు తీసుకోవడం సరి చేయడం ఈసీకి పంపించడం వరకే వారి బాధ్యత మిగతా వ్యవహారాలన్నీ అంటే ఓట్లు ఉంచడం తీసివేయడం ఈసీ నే చేసేది భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన అధికారాలను హక్కులను రాజ్యాంగ విలువలను కాలరాస్తూ నియంతృత్వ చట్టాలు చేస్తూ తమ అధికారాన్ని పదులపరచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా నరేంద్ర మోడీ అమిత్ షా జోడి చేస్తున్న కుట్రలో భాగమే ఈ ఓట్ల చోరీ కార్యక్రమం అని శ్రీనివాస్ అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో కూడా సర్ ప్రక్రియ ద్వారా సుమారు 88 లక్షల ఓట్లు గల్లంతు అయినాయి .అప్లికేషన్ చేసుకోండి దానికి సంబంధించిన ఆధారాలు సమర్పించండి అని అధికారులు చెప్పినప్పటికీ అదంతా సులభంగా అయ్యే పనిలా లేదు. ఇప్పటికే వేలాదిమంది ఆఫీసుల చుట్టూ ఒకటికి రెండుసార్లు తిరుగుతున్నారు అయినా లాభం లేకుండా పోతుంది. ఓటు వస్తుందని నమ్మకం ప్రజలకు ముఖ్యంగా యువతకు సన్నగిల్లింది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికైనా మన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలి ఇతర రాష్ట్రాలతో కలిసి దుర్మార్గంగా వ్యవహరిస్తు, భయంకరమైన కుట్రలు చేస్తూ. ప్రజల న్యాయబద్ధమైన రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును చోరీ చేస్తున్న ఈసీకి వ్యతిరేకంగా , ఈసీ వెనకాల ఉండి చక్రం తిప్పుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను బట్టబయలు చేయాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది .కొత్త చట్టాలు చేసి నియంత లాగా వ్యవహరిస్తున్న అధికారులకు రక్షణ కల్పించిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాల్సిన అవసరం ఉందని అంబటి శ్రీనివాస్ అన్నారు .దేశంలోని అనేక రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ ద్వారా ప్రజల ఓటు హక్కును ధ్వంసం చేస్తున్న ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి లేదంటే అతన్ని అరెస్టు చేసి జైల్లో పెట్టాలి అని అంబటి శ్రీనివాస్. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**నర్సంపేట సెప్టెంబర్ 27 ( జనం సాక్షి)** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మాదన్నపేట.నాగుర్లపల్లి .గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు దేశిని ఆనంద గౌడ్. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా గంధం శ్రీను గౌడ్, ఉపాధ్యక్షుడిగా మచ్చిక సతీష్ గౌడ్, కార్యదర్శిగా కట్ల పెద్దరాజు, కోశాధికారిగా కట్ల చిన్నరాజును. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు, కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్



**మల్హర్, సెప్టెంబర్ 27( జనం సాక్షి)** ఓట్ల చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉదయం 9 గంటలకు ధర్నా నిర్వహించనున్నట్లు మల్హర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జంగిడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు..

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి



**నర్సంపేట సెప్టెంబర్ 27 ( జనం సాక్షి)** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పట్టణ పద్మశాలి సంఘం నర్సంపేట నందు సంఘ అధ్యక్షులు కూచన రవీందర్ . అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ వరంగల్ జిల్లా సంఘం ఉపాధ్యక్షులు పెండెం రామానంద్ . పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కూచన రవీందర్ అన్నారు. ముఖ్యఅతిథి శ్రీ లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్ని దేశ స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం, చేనేత కార్మికుల సంక్షేమం మరియు తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేశారని తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి సహకార సంఘాల ద్వారా చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు ముందు తరాలకు స్ఫూర్తిదాయకమని పెండెం రామానంద్ తెలపడం జరిగినది. వారి యొక్క స్ఫూర్తిని అందించడానికి నర్సంపేటలో లక్ష్మణ్ బాపూజీ యొక్క విగ్రహ ప్రతిష్ట చేయాలని పూర్వ అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్ తెలపడం జరిగినది. పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని డాక్టర్ జయుడు హిత బోధ చేయడం జరిగినది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించడమే నిజమైన నివాళి అని కౌన్సిలర్ మండల శ్రీనివాస్ .తెలపడం జరిగినది. ఈ కార్యక్రమమును సంఘ ప్రధాన కార్యదర్శి డా. పెండెం భాస్కర్ .సమన్వయ పరచడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో గాజుల రాము కోడాటి వీరస్వామి తుమ్మ ఏకాంబరం పెండెం వెంకటేశ్వర్లు. బాల్నే జగన్. కోడాటి గోపాలకృష్ణ . పెండెం శివానంద్. రచ్చ శ్రీనివాస్ .వెంగళ బిక్షపతి. పెండెం రాజు. చిప్ప శ్రవణ్ .ఆడెపు చంద్రశేఖర్. కొండె క్రాంతి కుమార్ , బొప్పరాతి సురేందర్ సామల రాజు పెండెం బిక్షపతి వెంగళ సదానందం బందారి శ్రీనివాస్ కందగట్ల రాజేందర్ .సభని రాజేందర్ దేవులపల్లి వేణుగోపాల్. పాపని ప్రశాంత్. శ్రీరాముల పోశెట్టి స్వామి ,గణపురం సురేష్ , మార్త సాంబయ్య, గుల్లేపల్లి సుధాకర్, గొట్టిముక్కుల శ్రీనివాస్, బేతి భాస్కర్ ,అడగట్ల చంద్రమౌళి, కూర్నున్న సరస్వతి, తుమ్మ పద్మ, గుల్లపల్లి భాగ్యలక్ష్మి. మార్తా అశోక్, దుస్స రాము, పెండెం రమేష్ ,మొదలగువారు పాల్గొన్నారు .

# ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఉల్లాస్ పరీక్ష



**మల్హర్, సెప్టెంబర్ 27 ( జనం సాక్షి)** మండలంలోని ఎడ్లపల్లి, రుద్రారం గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదివారం ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. ఎడ్లపల్లి, రుద్రారం గ్రామాల సర్పంచులు జంగిడి శ్రీనివాస్,చంద్రగిరి సంపత్ ఆధ్వర్యంలో పరీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విఓ ప్రెసిడెంట్ చంద్రగిరి శ్యామల పాల్గొని పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. సంబంధిత విఓఏలు సునీత, రజిత, రాజయ్య, మానస, రవి, శంకర్‌తో పాటు సిసి ఇందారపు రవికుమార్ హాజరయ్యారు. స్వయం సహాయక మహిళల్లో విద్యా అవగాహన, అక్షరాస్యతను పెంపొందించేందుకు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారు.

# చల్లగరిగలో ఘనంగా 'అమ్మకు అక్షర మాల'



**చిట్యాల, సెప్టెంబర్ 27(జనం సాక్షి ):** మండలంలోని చల్లగరిగ గ్రామ హైస్కూల్‌లో వివోఏల ఆధ్వర్యంలో 'అమ్మకు అక్షర మాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు వయసుతో సంబంధం లేకుండా విద్యను అభ్యసించి కుటుంబ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.సెర్ప్ ఏపీఎం కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు స్వయం సహాయక సంఘాలు, వివోఏలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ప్రభుత్వ పథకాలు, హక్కులపై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీ సాంబశివుడు, రిటైర్డ్ టీచర్ బండి రాజమౌళి, వార్డు సభ్యురాలు మూల మంజుల తిరుపతి, ఎఫ్ఎల్ సీఆర్పీలు, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 27(జనంసాక్షి).** తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మశాలి సమాజ ప్రముఖుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ములుగు జిల్లా సంక్షేమ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి రామ్మోహన్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రను, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిప్ప అశోక్, జిల్లా గౌరవ అధ్యక్షులు డిపి జనార్దన్, జిల్లా కన్వీనర్ గుర్రపు శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి జిల్లా అధ్యక్షుడు వీళ్ల మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్వరపు వేణుగోపాల్, చేనేత సహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కందగట్ల సారయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాసని రామూర్తి, ముంజాల బిక్షపతి, స్వాతంత్ర్య సమరయోధుడు చిందం రాయమల్లు మరియు బిసి సంక్షేమ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50వ వసంతల స్వర్ణోత్సవాలు




**మహదేవపూర్: సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 వ వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాల గోల్డేన్ జూబ్లీహిల్స్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాలు ఆదివారం హైదరాబాద్లోని సామ్రాట్ కాంప్లెక్స్లో జరిగిన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సంఘం నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు కడారి వినయ్కుమార్. మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బోధించిన సిద్ధాంతాలు, చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, అందరికీ సమాన విద్యావకాశాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. అప్పుడే బాబాసాహెబ్ కలలుగన్న సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ మామిడిపల్లి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు బాపయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మహాదేవపూర్ మండల అధ్యక్షులు మేరుగు లక్ష్మణ్ పాల్గొన్నారు..

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 27(జనం సాక్షి):** మహబూబాబాద్ పట్టణం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు మహబూబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ దంపతులు 150 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరగబోయే ఎస్ జి ఎఫ్ క్రీడలు కోసం తమ వంతు సహాయంగా కబడ్డీ, కో-కో వాలీబాల్, ఆటల్లో పాల్గొనే విద్యార్థి విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్పోర్ట్స్ డ్రెస్సులను అందిస్తున్నామన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా ప్రతిభను పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, టీమ్ స్పిరిట్ను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సౌకర్యాలు అందేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, పట్టణానికి, చదువు, ఆటలు నేర్పే గురువులకు తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి, దాతలు, రామ సహాయం శ్రీధర్ రెడ్డి, భీతమల్ల బిక్షపతి, శ్రీకాంత్, మహబూబాబాద్ జోన్ కార్యదర్శి మహంకాళి వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు డిఎస్. శంకర్ నాయక్, అనిల్ కుమార్, శ్రీనివాస్, పుష్పలీల, నిర్మల, రాజకుమారి, కాశీనాథ్, నాగిరెడ్డి, కొమురయ్య, వట్టం శంకర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, గాడి పెల్లి లావణ్య చరణ్, బొల్లు రాజు, అంబాల శివకుమార్, పుచ్చకాయల సరిత విద్యార్థులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో చదువుకున్న మహిళ ఉంటేనే ఆర్థిక ప్రగతి సోపానం

### బిల్లా యాదగిరి గ్రామ సర్పంచ్



**వేలేరు, సెప్టెంబర్: 27 (జనం సాక్షి)** వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత జిల్లా ఉన్నత పాఠశాల లో వేలేరు మండల మహిళా సమైక్య ఏ.పి.ఎం అనిత ఆధ్వర్యంలో వేలేరు మండల ఉల్లాస్ (అమ్మకు అక్షరమాల) పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి పాల్గొని మాట్లాడుతూ... ఈ సెంటర్లో ఇక్కడ 56 మంది వయోజనులకు ఉల్లాసంగా పరీక్ష నిర్వహించడం జరుగుతుంది, ప్రతి ఇంటికి చదువుకున్న మహిళ ఉంటేనే ఆర్థిక ప్రగతి ఆధారం అవుతుందని సమాజం పురోగతి చెందుతుందని మహిళా సంఘాల ద్వారా విద్యని అభ్యసించిన మహిళలు పరీక్ష రాయడానికి వీలుగా ఆదివారం రోజున ప్రత్యేకంగా వయోజన అక్షరాస్యత పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ఆర్గనైజేషన్ (జఓ) అధ్యక్షులు, సి.సిలు, గ్రామ బుక్ కీపర్, వయోజనులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- సర్ పేరుతో ఓట్లు తొలగిస్తున్న సీఈఓ
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగ రాజన్




**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 27 (జనం సాక్షి)** :పౌరుల ఓటు హక్కును హరించే హక్కు ఎవరికి లేదని, ఓటు హక్కు కల్పించే ఎన్నికల సంఘం సర్తో పౌరుల ఓట్లను హరిస్తుందని,దేశంలో బీజేపీ విద్యారంగాన్ని పూర్తిగా కాషాయికరణ చేసే కుట్ర చేస్తున్నదని నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగం నిర్వీర్యం అయి విద్యారంగం ప్రైవేట్ చేతుల్లోకి వెళ్తుందని దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ,ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు హన్మకొండ జిల్లా కేంద్రంలో రానున్న మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగ రాజన్ అన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీలోని గెస్ట్ హౌస్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పాత్రికేయా సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగ రాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దినేష్ శ్రీరంగ రాజన్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం బిజెపి ఎన్డీఏ ప్రభుత్వ ఆధీనంలో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తున్నదని వారన్నారు. పౌరుల ఓటు హక్కును హరించే హక్కు ఎవరికి లేదని, ఓటు హక్కు కల్పించే ఎన్నికల సంఘం సర్ తో పౌరుల ఓట్లను హరిస్తుందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నీట్ పరీక్షలను సక్రమంగా నిర్వహించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని, మొన్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ముమ్మాటికీ విద్యార్థుల పోరాట ఫలితమేనని, దేశంలో విద్యారంగంలో మార్పుల కొరకు విద్యలో మతపరమైన అంశాలను చేర్చకుండా చరిత్ర అంశాలను చేర్చేందుకు పోరాటం నిర్వహిస్తామని, కేంద్ర బడ్జెట్లో విద్యకు పూర్తిగా నిధులు తగ్గిస్తున్నారని, ప్రైవేటు యూనివర్సిటీలను దేశంలో అనుమతిస్తున్నారని, నూతన జాతీయ విద్యా విధానం, వికసిత్ భారత్ శిక్ష అధిష్ఠాన్ పేరుతో విద్య కాషాయికరణ, ప్రైవేటీకరణ చేసే విధంగా బిజెపి కుట్ర చేస్తుందని, భారతదేశానికి స్వాతంత్రం కావాలని పోరాడిన సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని, 90 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యలపై దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాట నిర్వహిస్తుందని, హనుమకొండలో సెప్టెంబర్ 28 నుండి 30 వరకు ఏఐఎస్ఎఫ్ 90 వార్షికోత్సవాలు జరగనున్నాయని,ఈ వార్షికోత్సవాల్లో 90 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం పోరాటాలను గుర్తుచేసుకొని, భవిష్య విద్యార్థి ఉద్యమ కార్యాచరణ నిర్ణయించుకుని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని దినేష్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బానోత్ రఘురాం, రెహమాన్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రణీత్ గౌడ్, భాషబోయిన సంతోష్, వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, హనుమకొండ జిల్లా నాయకులు భాను, వినయ్ పాల్గొన్నారు.

# హలో ఆదివాసీ అక్టోబర్ 14న ఛలో హైదరాబాద్

### ఆదివాసిల ఆత్మ ఘోష మహాధర్నాను విజయవంతం చేయాలి



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 27(జనం సాక్షి ):-** తరతరాలుగా ఆదిమ తెగలు అభివృద్ధికి దూరంగా అట్టడుగున జీవిస్తూ బోడి గుండు మీద తాటిపండు పడినట్టుగా అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వ 1976 సంవత్సరంలో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సిద్ధాంతి కంగా అభివృద్ధి చెందిన లంబాడాలను ఎస్టీ జాబితాలో కలపటం వలన ఆదిమ తెగల అభివృద్ధికి తిరోగమనం పట్టిందనీ ఆదివాసీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడోలు వ్యాపార లక్షణం పశు పోషణ వ్యవసాయ పై పెట్టుబడి కలిగి రాజకీయ సైనికులుగా పనిచేసి తెలివైన లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ అవసరాల కొరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లంబాడాలు ఎస్టీ జాబితాలో కొనసాగించే విషయమై కొంతమంది గిరిజనేతర్ల మేధావులు లంబాడాలు కూడా పేదరికంతో పిల్లలను అమ్ముకుంటున్నారనీ అన్నారు. లంబాడాలు ఎస్టీ జాబితాలో ఉండటం సమంజసం కాదని వారు వాపోయారు. వారి కుటుంబ అవసరాలు తీర్చుకొనుటకు పసిపిల్లలను అమ్ముకునే తత్వం వారు కలిగి ఉన్నారనీ అన్నారు. అసలైన ఆదిమ తెగలు పేదరికంతో ఆకలితో చనిపోవడానికి కూడా సిద్ధపడతారనీ కడుపార కన్న పిల్లలను అమ్ముకోరనీ ఇది జగమెరిగిన సత్యం అన్ని అన్నారు. అసలు విషయం సమాజానికి షెడ్యూల్ తెగలు జాబితా నుండి లంబాడాలను తొలగించటమే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి లంబాడాలు ఆదిమతెగల జీవన పరిస్థితి తేల్చవలసిన బాధ్యత లంబాడాల రాష్ట్ర ప్రభుత్వం పైన ఉన్నది షెడ్యూల్ కులాల తెగల జాబితాల నుండి లంబాడాలను తొలగించుటకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తుడుం దెబ్బ జాతీయ కార్యదర్శి రమణాల లక్ష్మయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో కరపత్రశీ విడుదల చేయడం జరిగింది. ఈ కరపత్రం విడుదల చేసిన ఆదివాసి సంఘములు నాయకులు యాసం రాజ్ , తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు పోడెం కృష్ణ ప్రసాద్, తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు వట్టం జనార్ధన్ ,ఎట్టి రాజబాబు, చింత సోమరాజు ,తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కనితి వెంకటకృష్ణ, నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి , ఏఎన్ఎస్ మండల అధ్యక్షులు వాసం నారాయణ , గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి ,ఏ ఎన్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంతి విజయ్, ఏఎన్ఎస్ మండల ఉపాధ్యక్షులు కంతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర మండల పద్మశాలి సంఘ ఆధ్వర్యంలో

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి111వ జయంతి వేడుకలు

### చిత్రపటానికి పూలమాల వేసి నివార్ల అర్పించిన డాక్టర్ కూరపాటి రమేష్, రాధిక



**పెద్దవంగర సెప్టెంబర్ 27 (జనం సాక్షి )** మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివార్లు అర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఇంటిలెక్సవల్ ఫోరమ్ కన్వీనర్ డాక్టర్ కూరపాటి రమేష్. ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఇంటిలేక్స్వల్ ఫోరమ్ కోఆర్డినేటర్ డాక్టర్ కూరపాటి రాధిక. మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి ఘన నివాలులు అర్పించి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలొ మహబూబాబాద్ జిల్లా బీసీ ఇంటలెక్చవల్ ఫోరం కోఆర్డినేటర్ ఎదునూరి శ్రీనివాస్. మండలం పద్మశాలి సంఘ అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, పద్మశాలి సంఘం నాయకులు వేముల రాజు, గుడ్ల రమేష్. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి,వెంకట్ నారాయణ యాదవ్,రాష్ట్ర కోఆర్డినేటర్ కొంగ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు .

## కటాక్షపురం పెద్ద చెరువు శిఖం భూమిని పట్టాగా మార్చుకున్న నాయకులు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** ఆత్మకూర్ మండలం, కటాక్షాపురం గ్రామంలో పెద్ద చెరువు శిఖం భూమి (సర్వే నెంబర్ 124 ) తన సొంత పట్టా భూమిగా మార్చుకోవడానికి ముక్క సుధాకర్ (ధనుంజయ) అనే వ్యక్తి నకిలీ పత్రాలను వాటిని నిజం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. మేకల ప్రశాంత్ అనే వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకుని, చెరువు శిఖం భూమిని చదును చేయడానికి మొరం, మట్టి పోసి, ల్యాండ్ గా మారుస్తున్నాడు. గతంలో గ్రామంలో ఉన్న ఎస్సీలు, మాదిగలు ఇతర అనగారిన వర్గాల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని, రేషన్ సరుకులు, పప్పు ధాన్యాలు ఇతర అవసరాల కోసం అప్పులిచ్చి, వాటిని తీర్చలేకపోయిన వారి దగ్గర నుంచి భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. గత కొంత కాలంగా చెరువు శిఖం భూమిని పట్టా భూమి అనడం సరికాదు అని నిలదీసిన షేక్ సలీం పాష స్థానికంగా పంచర్ షాపు డబ్బా పెట్టినందుకు గ్రామస్థుడిని రెండు సార్లు నలుగురు మనుషులను వెంటేసుకుని వచ్చి నా భూమిలో ఉన్న పంచర్ డబ్బా తీసేయాలని బెదిరించడం చేస్తూ ఈ రోజు ఏకంగా మొరం మట్టి వేయించడానికి సిద్ధమయ్యాడు. స్థానిక సర్పంచ్ పాలక వర్గం , గ్రామ పెద్దలు ఈ విషయంలో మేకల ప్రశాంత్ మొరం మట్టి వేయకుండా అడ్డుకొని నిలిపి వేశారు .గ్రామ చెరువు శిఖం భూమి ఎఫ్‌టిఎల్ లెవెల్ బౌండరీ చేసి హద్దులను పాతటానికి తహసీల్దార్‌కి గతంలో కంప్లైంట్ చేశాం అని ఈ విషయంలో జోక్యం చేసుకోకూడదని మేకల ప్రశాంత్ కు స్పష్టంగా చెప్పడం జరిగింది. మా చెరువు శిఖం భూమిలో ఎవరికి పట్టా భూమి లేదు అని తెలియచేశారు . (ధనుంజయ) ముక్క సుధాకర్ తమ అనుచరులను గ్రామ సర్పంచ్ గ్రామ పెద్ద మనుషులు పలు సార్లు వెళ్ల గొట్టారు.ఇదే విధంగా ప్రభుత్వ భూములను సొంత పట్టా భూమిగా మార్చే పనినే వృత్తిగా (ధనుంజయ) ముక్క సుధాకర్‌అనే వ్యక్తి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని షేక్ సలీం పాషా గ్రామ పంచాయతీ పాలక వర్గం వార్డు నెంబర్ సభ్యులు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు చెప్పారు.

## సింగరేణి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### - మాజీ ఎమ్మెల్యే అమూరాజుల శ్రీదేవి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి)** సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే అమూరాజుల శ్రీదేవి డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలపై ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని రఘునాథ్ రావు కోరారు. ఈ నిధులు సింగరేణి ఆర్థిక బలోపేతంతో పాటు సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి కీలకమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఆరు ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. 2025 -- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపుగా లాభాల్లో న్యాయమైన వాటా అందించాలన్నారు. కార్మికులకు మెడికల్ బోర్డు విషయంలో జాప్యం లేకుండా ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అక్రమాలు, అన్యాయాలకు తావులేకుండా పారదర్శకంగా అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు రెండు గుంటల స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అవసరమైన పనిముట్లు, హెల్మెట్లు, సేఫ్టీ షూస్, ఇతర భద్రతా పరికరాలను నాణ్యతతో సకాలంలో అందించాలని అన్నారు. డిస్మిస్ అయిన కార్మికుల కేసులను మానవతా దృక్పథంతో, నిబంధనలకు అనుగుణంగా పునఃపరిశీలించి, అర్హత ఉన్న కార్మికులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమకు గౌరవం, హక్కులకు రక్షణ, కుటుంబాలకు భద్రత అనే లక్ష్యంతో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మద్దెర్ల శీనివాస్, దూది ప్రకాష్, జిల్లా నాయకురాలు నల్లుల సంగీత, పట్టణ ఉపాధ్యక్షులు గాండ్ల మహేష్, పుల్లూరి రాము, పట్టణ కార్యదర్శులు గంధం అనిల్, అల్లకటి మహేష్, యువ మోర్చా అధ్యక్షులు తోటపల్లి ఓం సాయి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఇప్ప స్వామి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ గౌస్ బాబా, ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోతు సంతోష్, పుల్ల ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంఘ సభ్యులకు ఉల్లాస్ పరీక్షలు



**కౌటాల సెప్టెంబర్ 27 జనం సాక్షి** మహిళా సంఘ సభ్యులు ఉత్సహంగా ఉల్లాస్ పరీక్షలు రాశారు.అమ్మకు అక్షరమాల -- ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 20 పరీక్షా కేంద్రాల్లో సుమారు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షల నిర్వహణలో కొన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ సర్పంచులు కూడా ప్రత్యేకంగా సహకరించారు. మండల స్థాయి జజలు, ఐకెపి సమన్వయంతో స్వయం సహాయక సంఘాల సభ్యులందరినీ పరీక్షా కేంద్రాలకు పిలిపించి, పరీక్షలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. మహిళా సంఘ సభ్యులు ఉత్సహం గా పాల్గొని పరీక్షలు రాశారు.జిల్లా కేంద్రం నుండి డి పి యం యాదగిరి, ధనరాజ్, శిర్స, ము త్తంపేట్ గ్రామల్లో పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రామ్‌టెంకి ఉష, మల్లేష్ పాల్గొని తమ సహకారాన్ని అందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామపంచాయతీ సర్పంచులు, జజలు, మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ ఏ పి యం వినేష్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## 100 పడకల ఆస్పత్రిలో దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పించాలి

### రాజోజు జ్యోతి




**పరకాల, సెప్టెంబరు 27,(జనంసాక్షి):** పరకాల పట్టణంలో ఇటీవల ప్రారంభించిన 100 పడకల ఆస్పత్రిలో దివ్యాంగులకు వారి కేటగిరీల ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని తల్లి దివ్యాంగుల సేవా సమితి పరకాల ఇన్‌చార్జి రాజోజు జ్యోతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇటీవల ప్రజావాణిలో తల్లి దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించినట్లు ఆమె తెలిపారు. ఆస్పత్రిలో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీల మేరకు వారి కేటగిరీల ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే దివ్యాంగులంతా ఏకమై తల్లి దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉద్యమిస్తామని ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## పాలకుర్తిలో ఘనంగా బాపూజీకి నివాళి



**పాలకుర్తి, సెప్టెంబరు 27(జనంసాక్షి)** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ముందుండి పోరాడిన, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఆదివారం పద్మశాలి సంఘం పట్టణ కమిటీ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన జీవితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అంకితమైందని అన్నారు. 1969 లో జరిగిన ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు తన మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మేడారపు సుదాకర్, పెనుగొండ రమేష్, చిదిరాల ఎల్లయ్య, మాచెర్ల పుల్లయ్య, చిదిరాల మార్కెండయ్య, పెనుగొండ వెంకటేశ్వర్లు, రమేష్, సోమేశ్వర్, నాగయ్య, పుండరీకుడు, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్. తదితరులు ఉన్నారు.

## విద్యార్థిపై దాడి.. పాఠశాల కరస్పాండెంట్‌పై ఫిర్యాదు





**దేవరుప్పుల, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** నీర్మాల గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి చింతల వంశీరెడ్డిని బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ జేసురాజు విచక్షణారహితంగా కొట్టినట్లు విద్యార్థి తండ్రి దయాకర్‌రెడ్డి ఆరోపించారు. సరిగా చదవడం లేదంటూ టీసీ తీసుకెళ్లాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని బెదిరించారని తెలిపారు. దీంతో తండ్రి దయాకర్‌రెడ్డి, కుమారుడు వంశీరెడ్డితో కలిసి దేవరుప్పుల ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, విద్యార్థిపై దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేసురాజుపై చర్యలు తీసుకోవాలని దయాకర్‌రెడ్డి కోరారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయం

### జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 27, జనంసాక్షి** స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజా నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు జిల్లా రెవెన్యూ అధికారి అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వేడుకలకు హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యలు, హక్కులు, అభివృద్ధి కోసం విశిష్ట సేవలు అందించారని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సంక్షేమం పట్ల బాపూజీ చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం



**పాలకుర్తి, సెప్టెంబరు 27 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పరిశుభ్రత లోపించిందని, దీంతో విద్యార్థులకు మౌళిక సమస్యల పరిష్కారాన్ని అధికారులు విస్మరించారని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాలకుర్తి, గుడికుంట తండా గ్రామాల సర్పంచులు కమ్మగాని విజయ, బానోతు మహేందర్లతో కలిసి నవీన్ మాట్లాడారు. విద్యార్థులను ఎలుకలు కరిచి వారం రోజులవు తున్న స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఇంత వరకు బాదిత విద్యార్థులను ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలే తప్ప దీనిని రాజకీయ కోణంలో చూడొద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను ఎలుకలు కొరికిన సంబందింత అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పాలకుర్తిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సిబ్బంది పారిశుద్యం పనులు చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాయకులు బొబ్బల అశోక్ రెడ్డి, వీరమనేని సోమేశ్వర్రావు, మాచెర్ల ఎల్లయ్య, దొంత మల్ల గణేష్, కత్తి సైదులు, కటారి పాపారావు రాజ్మామహ్మద్, నాగరాజు, బానోతు వెంకట్, కోల నారాయణ పాల్గొన్నారు.

## టాప్రా హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా పరికిపండ్ల వేణు




**హనంకొండ, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షునిగా పరికిపండ్ల వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుత అధ్యక్షులు జన్నపరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్ష పదవికి రాజీనామా చేయగా ఆదివారం నాడు ఉపాధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య అధ్యక్షతన, ఆదర్శ కాలనీ కమ్యూనిటీ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి పరికిపండ్ల వేణును అధ్యక్షునిగా, పెండ్యాల బ్రహ్మయ్య ను గౌరవ అధ్యక్షులుగా, బేతి శంకర్ లింగం ను వర్కింగ్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన పరికిపండ్ల వేణు మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో ఉంచిన ఈ గురుతరమైన బాధ్యతను నిర్వర్తిస్తూ జిల్లా శాఖను ముందుకు తీసుక పోతానన్నారు. సీనియర్ సంఘ సభ్యులకు, కార్యవర్గ సభ్యులకు, వివిధ యూనిట్ల బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు ఎండి అబ్దుల్ రహీం, హనుమకొండ జిల్లా టాప్రా ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న, ఆర్థిక కార్యదర్శి సిద్ది రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, కరేటి శంకర్రావు, బేతి శంకర్ లింగం, ఆర్తి సంపత్ కుమార్,తుమ్మ థామస్ రెడ్డి, వనజ, సుమతి, వివిధ యూనిట్ల బాధ్యులు ఎర్రగట్టు స్వామి, దేవేంద్రచారి, సుధీర్ రెడ్డి, రామాచారి, ఎల్లా గౌడ్, చేరాలు, నిర్మల, పద్మకుమారి, కిష్టారెడ్డి, సదా శివారెడ్డి, యాదగిరితో పాటు 38 మంది సభ్యులు పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్




**కాసిపేట సెప్టెంబర్ 27 (జనం సాక్షి )** కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తులను పట్టుకొని గుడుంబాను సీజ్ చేసినట్లు దేవాపూర్ ఎస్సై గంగారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు ఆదివారం కాసిపేట మండలం లంబాడి తండా(డీ)కు చెందిన అజ్మీర రాజేష్, బానోత్ రాజేష్ అనే వ్యక్తులు బజాజ్ చేతక్ పై 20 లీటర్ల గుడుంబాను విక్రయించేందుకు వెళ్తుండగా దేవాపూర్ అంగడి బజార్ ఏరియాలో పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని 20 లీటర్ల గుడుంబాను సీజ్ చేసినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రారంభానికి ముందే... భవనం పగుళ్ళు

- నూతన బస్టాండ్ భవనం మూన్నాళ్ళ ముచ్చటైనా?
- అధికారుల పర్యవేక్షణ లోపమా? గుత్తేదారు నిర్లక్ష్యమా?
- సుమారు రూ.51 లక్షల ప్రజాధనం వృధాపై వ్యక్తమవుతున్న నిరసనలు





మంగపేట, సెప్టెంబర్ 27(జనంసాక్షి) ప్రభుత్వం ప్రజల రవాణా సౌకర్యార్థం మంజూరు చేసిన నిధులు ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నాయో చెప్పడానికి మంగపేట మండల కేంద్రంలో రూపుదిద్దుకుంటున్న నూతన బస్టాండ్ భవనమే నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. సుమారు రూ. 51 లక్షల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ బస్టాండ్ భవనం, కనీసం ప్రారంభోత్సరానికి నోచుకోకముందే గోడలకు పగుళ్లు తేలడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. బస్టాండ్ నిర్మాణ పనులను ఎప్పకటికప్పుడు పరిశీలించాల్సిన సంబంధిత ఇంజనీరింగ్ శాఖాధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. భవనం నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేసి, కేవలం నామమాత్రపు పనులతో చేతులు దులుపుకోవాలనే ఉద్దేశంతో గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్లు స్పష్టమవుతోంది. పేదల పన్నుల ద్వారా సమకూరిన ప్రజాధనాన్ని ఇలా అభివృద్ధి పేరుతో నీళ్లలో భస్మం చేస్తుంటే ప్రశ్నించాల్సిన నాథుడే కరువయ్యాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ప్రారంభానికి ముందే భవనం బీటలు వారుతోందంటే భవిష్యత్తులో ఇక్కడ ప్రయాణికులు ఏ విధంగా భద్రంగా ఉండగలరు అని అధికారుల పర్యవేక్షణ లోపం ఏ స్థాయిలో ఉందో దీని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, నాణ్యతా లోపాలకు కారణమైన గుత్తేదారుపై, బాధ్యత విస్మరించిన ఇంజనీరింగ్ అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భూభారతి రీ-సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

**భూ యజమానులు తమ భూ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి: పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి.**



**పర్వతగిరి,సెప్టెంబర్ 27( జనం సాక్షి):** భూ యజమానులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ-సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి మండల తహసిల్దార్ టి. వెంకటస్వామి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని జమల్ పురం గ్రామంలో భూభారతి రీ-సర్వేలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూభారతి కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భూభారతి రీ-సర్వేలో భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను పకడ్బందీగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. రీ-సర్వే ప్రక్రియలో భాగంగా భూ యజమానులు, రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. భూ వివరాల్లో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. భూముల హద్దులు, రికార్డులను సక్రమంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్‌లో భూ వివాదాలు, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను నివారించవచ్చని తహసిల్దార్ పేర్కొన్నారు. గొలుసుల సహాయంతో నిర్వహించే సర్వే ప్రక్రియకు భిన్నంగా ప్రస్తుతం ఆధునిక రోవర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రీ-సర్వేను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేర్లు ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందేలా జిల్లాలో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి

- నిబంధనలు పాటించని ఆసుపత్రులు, లేబరేటరీల పై కఠిన చర్యలు తప్పవు
- డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్






**ఖానాపూర్ రూరల్ 27 సెప్టెంబర్ (జనం సాక్షి ):** జిల్లాలోని ఆసుపత్రులు, క్లినిక్‌లు, లేబరేటరీలు, డయాగ్నస్టిక్ సెంటర్లు తదితర వైద్య సంస్థలు సంబంధిత చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. జిల్లాలోని పలు ఆసుపత్రులు, క్లినిక్‌లు, లేబరేటరీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఖానాపూర్‌లోనీ విజయ లక్ష్మీ క్లినిక్ చట్టపరమైన నిబంధనల ప్రకారం సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయుర్వేద, హోమియోపతి, యునాని, ఇతర ఆయుష్ వైద్య సంస్థలు, దంత ఆసుపత్రులు, క్లినిక్‌లు, ఆసుపత్రులు, లేబరేటరీలు సంబంధిత నిబంధనల ప్రకారం అవసరమైన రిజిస్ట్రేషన్ పొందిన తర్వాతే సేవలు నిర్వహించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా లేదా నిబంధనలను ఉల్లంఘిస్తూ వైద్య సేవలు నిర్వహించే సంస్థలపై చట్టప్రకారం నోటీసులు, సీజ్ మరియు ఇతర కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి ఆసుపత్రిలో సర్వీస్ చార్జెస్ గురించి రిసెప్షన్ ఏరియాలో విధిగా ప్రదర్శించాలని తెలియజేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందేలా జిల్లాలో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్. హెచ్ .ఎన్ కార్యక్రమం నిర్వాహణాధికారి డాక్టర్ సౌమ్య ,డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్ పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతరకు తేదీలు ఖరారు

- ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు వట్టేవాగు సమ్మక్క-సారక్క జాతర
- కమిటీ చైర్మన్ కారం లక్ష్మయ్య
- ఆలయ ప్రధాన పూజారి దారం సిద్దు



గూడూరు, సెప్టెంబర్ 27 (జనంసాక్షి): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని దామరావంచ,మచ్చర్ల, జగన్నాయకులగూడెం గ్రామాల మధ్య జరిగే వట్టేవాగు సమ్మక్క-సారక్క జాతర తేదీలను ఆదివారం జాతర కమిటీ చైర్మన్ కారం లక్ష్మయ్య, ఆలయ ప్రధాన పూజారి దారం సిద్దు, తెలిపారు.ఫిబ్రవరి 17 నుంచి 20వ తేదీ వరకు జాతర నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.జాతరలో భాగంగా ఫిబ్రవరి 17న అమ్మవార్లకు పసుపు కుంకుమ పూజ కార్యక్రమాలు,18న గుడి మేలుగుట, జాతర ప్రాంగణం శుభ్రం చేయుట కార్యక్రమం,19న అమ్మవార్లకు భక్తులు మొక్కులు చెల్లించుకునే కార్యక్రమం నిర్వహించనున్నట్లు,20న జాతర ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. జాతరను వైభవంగా నిర్వహించేందుకు జాతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మక్క-సారక్క అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని వారు కోరారు.జాతరలో . భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జాతర కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసం భద్రయ్య, తాటి సుధాకర్, వాసం రమేష్, దారం సాంబ రాజు, సనప వీరాస్వామి, పూనెం జనార్దన్, దారం నరేష్, సిద్ధబోయిన పోతయ్య, కొట్టెం వజ్జయ్య, పెనక పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్‌లో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 27 ( జనం సాక్షి ) : ఖిలా వరంగల్ కోటలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ కాకతీయుల చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాణి రుద్రమదేవి, ప్రతాపరుద్రుల కాలం నాటి చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయాలు, చారిత్రక కట్టడాలను సంరక్షించి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.ఖిలా వరంగల్‌లో గుర్తించిన పురాతన శివాలయానికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు పూజారి నియామకం వంటి చర్యలు చేపడితే మరింత ఆకర్షణీయంగా మారుతుందన్నారు. చారిత్రక ప్రదేశాల్లో కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే విగ్రహాలు, కళారూపాలను ఏర్పాటు చేయాలని సూచించారు.వరంగల్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలంటే హోటళ్లు, రవాణా, పార్కింగ్ తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని అన్నారు. రామప్ప, లక్నవరం వంటి ప్రాంతాలకు ప్రపంచస్థాయిలో గుర్తింపు రావడంలో జిల్లా యంత్రాంగం కృషి కీలకమని పేర్కొన్నారు.పర్యాటక రంగంలో అపార అవకాశాలు: గుండు సుధారాణి కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ కాకతీయుల చారిత్రక వారసత్వానికి ప్రతీకగా ఉన్న ఖిలా వరంగల్‌ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఖిలా వరంగల్ చుట్టూ ఉన్న ఇన్నర్ మోట్, ఔటర్ మోట్‌లను అభివృద్ధి చేసి బోటింగ్ తదితర పర్యాటక కార్యకలాపాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.

వెయ్యి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వంటి చారిత్రక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తే దేశ, విదేశాల నుంచి మరింత మంది పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఏఐతో కాకతీయుల వైభవాన్ని పరిచయం చేయాలి: కలెక్టర్ సత్యశారద.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించి పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.కాకతీయుల కాలం నాటి చరిత్ర, నిర్మాణాలు, జీవన విధానాన్ని ఆధునిక సాంకేతికత ద్వారా పర్యాటకులకు పరిచయం చేయవచ్చన్నారు.వరంగల్ జిల్లాలో మతపరమైన, సాంస్కృతిక, చారిత్రక, పర్యావరణ పర్యాటకానికి అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెంబర్తి కళ, రంగసాయిపేట మెటల్ క్లస్టర్, వరంగల్ దర్రీలకు ఉన్న జీఐ గుర్తింపును సాంస్కృతిక పర్యాటకంలో భాగంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ పర్యాటకానికి పాకాల వన్యప్రాణి అభయారణ్యం కీలక ప్రాంతమని తెలిపారు. పర్యాటకులను మూడు నుంచి ఐదు రోజుల పాటు వరంగల్‌లో నిలిపేలా పర్యాటక సర్క్యూట్లు, ఇన్నర్ మోట్, ఔటర్ మోట్ అభివృద్ధి, ఇతర మౌలిక వసతులపై ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు వెల్లడించారు.భావితరాలకు కాకతీయుల గొప్పతనాన్ని పరిచయం చేయడంలో యువత పాత్ర కీలకమని పేర్కొన్న కలెక్టర్, జిల్లాలోని పాఠశాలల్లో యువ టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థినులతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, టూరిజం వాక్స్ నిర్వహించన్ననది.సాంస్కృతిక కార్యక్రమాల పాల్గొన్నా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలను ప్రముఖుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,వరంగల్ ఆర్డీవో సుమ,నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డివైఎస్ఓ మరియు ఇంచార్జ్ పర్యాటక శాఖ అధికారి రమేష్, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్,సంబధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పర్యాటక శాఖ అధికారులు, విద్యార్థులు, కళాకారులు, పర్యాటకులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ కె హరిత



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27(జనంసాక్షి): కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా సముదాయ కార్యాలయ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు లోకల్ బాడీ) యువరాజ్ మర్మాట్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ తో కలిసి కలెక్టర్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని తెలిపారు

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, సేవా స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ నదీమ్ సిపిఓ గురువయ్య జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి బిసి సంఘ నాయకులు పద్మశాలి సంఘ నాయకులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మడికొండలో ఘనంగా పేపర్ వినాయకుడి నిమజ్జనం

కాజీపేట, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) : పర్యావరణ పరిరక్షణకు సందేశమిస్తూ మడికొండలో రూపొందించిన పేపర్ వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు 64వ డివిజన్ కాంగ్రెస్ నేత బైరి లింగమూర్తి గౌడ్ ప్రోత్సాహంతో మడికొండ ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో ఈ పర్యావరణహిత గణపతిని ఏర్పాటు చేశారు.° మడికొండలో ఘనంగా పేపర్ వినాయకుడి నిమజ్జనం– బైరి లింగమూర్తి గౌడ్ ను సన్మానిస్తున్న ఆదర్శ యూత్ సాధారణ విగ్రహాలకు భిన్నంగా పేపర్, గోధుమపిండి వంటి పదార్థాలతో విగ్రహాన్ని తయారు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 40 కిలోల గోధుమపిండి, సాధారణ పేపర్‌తో ఐదు రోజుల్లో విగ్రహాన్ని తయారు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**పేపర్ వినాయకుడు నిమర్జనం శోభయాత్ర**

వినాయకుడిని ప్రత్యేక వాహనంపై ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధల మధ్య నిమజ్జనం చేశారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నామస్మరణలతో సందడి చేశారు. కాలుష్యాన్ని తగ్గిస్తూ భక్తిని చాటేలా పర్యావరణహిత గణపతిని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహించాలని వారు కోరారు.

# జిల్లా స్థాయి అండర్-14 ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు

కాసిపేట సెప్టెంబర్ 27 (జనం సాక్షి ) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్-14 విభాగం బాలురు, బాలికల జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు సోమవారం రోజున జడ్పీహెచ్ఎస్ కాసిపేట పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి పి. చంద్రయ్య ఐఏఎస్, ఎస్జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్, సంయుక్త ప్రకటనలో తెలిపారు. సోమగూడెంలోని క్రీడా మైదానంలో ఈ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీల నిర్వహణకు కన్వీనర్‌గా కాసిపేట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం. సాంబమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీ) భూక్యా రాజన్న వ్యవహరించనున్నారు.

# నేడు అచలాపూర్‌లో అండర్-14 బాలికల జిల్లాస్థాయి కబడ్డీ ఎంపికలు

తాండూర్, సెప్టెంబర్ 28(జనం సాక్షి) : మంచిర్యాల జిల్లా తాండూరు మండలం అచలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం (సెప్టెంబర్ 28న) అండర్–14 బాలికల జిల్లాస్థాయి కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు కబడ్డీ పోటీల కన్వీనర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు . ఉమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎ. సాంబమూర్తి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపిక పోటీలు కేవలం అండర్–14 బాలికల విభాగం (01–01–2013 లోపు పుట్టిన వారు) కొరకే నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అర్హులైన, ఆసక్తి గల క్రీడాకారిణులు ఉదయం 9:00 గంటలకు పాఠశాల మైదానానికి హాజరుకావాలని కోరారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులకు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.తీసుకురావాల్సిన పత్రాలు:పోటీలకు హాజరయ్యే క్రీడాకారిణులు తమ వెంట తప్పనిసరిగా కింది ఒరిజినల్ పాటు జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు